క్లుప్తంగా

ఘనంగా రత్నగిరి చరిత్ర పుస్తకావిష్కరణ



రచయిత సత్యనారాయణరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

రొళ్ల: మండలంలోని రత్నగిరి విశ్రాంతి భవనం ఆవరణలో శుక్రవారం రత్నగిరి చరిత్ర పుస్తకావిష్కరణ చేపట్టారు. వక్తలు మాట్లాడుతూ రచయిత మెళవాయి కరణం సత్యనారాయణరావు చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక మహాక్షేత్రమైన రత్నగిరి గురించి పుస్తకాన్ని రచించి ఆవిష్కరించడం శుభ పరిణామన్నారు. ఈ సందర్భంగా కరణం సత్యనారాయణరావు దంపతులను రత్నగిరి రాజ వంశీకుడు రంగప్పరాజు, రత్నగిరి చారిటబల్ ట్రస్ట్ సభ్యుడు ఘనంగా సన్మానించారు. ముందుగా కొల్లాపురి మహాలక్ష్మిదేవి, కాళికాంబ కామటేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈరనాగప్ప, ఎంపీటీసీ జగదీషబాబు, అర్చకులు, రత్నగిరి చారిటబల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ కవిత

రొళ్ల: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కవిత అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా ప్రగతిని సర్వసభ్య సమావేశంలో చదివి వినిపించారు. ప్రభుత్వం నిరుపేద రైతుల కోసం ఉచితంగా అందించిన మినీ కిట్ల వ్యవహారంపై ఆమె మండిపడ్డారు. ఎంపీటీసీలు, సర్పంచులకు తెలియకుండా పంపిణీ చేయడం ఏంటన్నారు. ఆర్టీసీ బస్సులను సరైన సమయానికి నడపాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనంతరాజు, వైస్ ఎంపీపీలు రత్నమ్మ, నాగరాజు, సీడీపీఓ నాగమల్లేశ్వరి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ అజాద్, ఎంఈఓ శ్రీధర్, ఏఓ రాజ్యలక్ష్మి, ఏపీఎం నాగరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా చక్ర నవవర్ణ పూజలు




పూజల్లో పాల్గొన్న మహిళలు

హిందూపురం: స్థానిక సత్యనారాయణ పేటలోని షిర్డి శేషసాయి సంస్థాన్ ఆలయంలో శ్రీచక్ర నవ వర్ణపూజలు ఘనంగా జరిగాయి. మూలవిరాట్‌కు విశేష పంచామృతాభిషేకాలు అర్చనలు చేపట్టారు. పూర్ణ కుంభాలు ఏర్పాటు చేసి గణపతి, శంఖు పూజ, శ్రీచక్ర, మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతీ అమ్మవార్లకు పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం సత్యనారాయణపేట మహిళలు దేవి ఖడ్గమాల పారాయణం చేపట్టారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

హిందూపురం టౌన్: చిన్నారులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళా పోరుయాత్ర జీపు జాతను శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో జెండా ఊపి ప్రారంభించారు. నేరాలను అధ్యాయనం చేయడానికి నిపుణులతో కమిటీ వేయాలన్నారు. చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐద్వా కోశాధికారి సావిత్రమ్మ, ఉపాధ్యక్షురాలు అలివేలమ్మ, జిల్లా గౌరవాధ్యక్షురాలు దిల్షాద్, జిల్లా కార్యదర్శి గౌతమి, జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఇంతియాజ్, అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

పావగడ: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మధుగిరి ఉప విభాగం డీడీపీఐ ఎంఆర్ మంజునాథ్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎస్ఎస్‌కే రంగ మందిరంలో పావగడ తాలూకా ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ వినయ విధేయతలు నేర్పించాలన్నారు. అనంతరం తాలూకా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో పదోతరగతిలో వంద శాతం మార్కులతో ఉత్తీర్ణులైన 13 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. మెడుమా వ్యవస్థాపక అధ్యక్షుడు మునిస్వామి, సంపన్మూల వ్యక్తి శివరాము, ఎస్ఎస్‌కే సంఘం అధ్యక్షుడు ఆనందరావు, తాలూకా ఇంగ్లీష్ మీడియం పాఠశాలల సంఘం అధ్యక్షుడు ప్రసన్నమూర్తి, ఉపాధ్యక్షుడు డి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో ఆనందాల హరివిల్లు

- ఎమ్మెల్యేలు డాక్టర్ తిప్పేస్వామి, మాలగుండ్ల శంకరనారాయణ



కురుబరపల్లిలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

గుడిబండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో గడప గడపలోను ఆనందాల హరివిల్లు కొనసాగుతోందని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని కురుబరపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ జగదాంబ, జెడ్పీటీసీ భూతరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో అధికారం కోసం ఇస్తున్న ఆల్‌ఫ్రీ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 2014 ఎన్నికల్లో హామీలు ఇచ్చి గెలిచిన చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పవన్‌కళ్యాణ్, చంద్రబాబు మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. అనంతరం ఆయన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్ నాగన్న, సింగల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీడీఓ రామారావు, ఏఓ లక్ష్మీనారాయణ. సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సుశీల, రామచంద్ర, సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్. మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష, నాయకులు క్రిష్టప్ప, నాగేష్, రాంమూర్తి, రామచంద్ర, తిప్పేస్వామి, గిరిధర్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

పరిగి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మడకశిరరోడ్డులోని ప్రధాన రహదారి నుంచి కార్యక్రమం ప్రారంభమై, బోయపేట, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలకు వరకు కొనసాగింది. ప్రతి గడపకూ వెళ్లి స్థానిక సమస్యలు తెలుసుకొని అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని అక్కడిక్కడే ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించారు. మొత్తం 250 గడపలు తిరిగారు. సంక్షేమ లబ్ధి పొందిన వారికి బుక్‌లెట్‌లు అందించారు.

సంక్షేమ లబ్ధితో సంతృప్తిగా ఉన్నాం..

గడప గడపలో పర్యటించిన ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణకు ప్రతి గడపలోనూ అపూర్వ స్వాగతం లభించింది. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో సంతృప్తిగా ఉన్నామని ప్రజలు సంతోషంగా చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని మేలు జగనన్న ప్రభుత్వం చేస్తోందన్నారు. దీంతో తామంతా సంతృప్తిగా ఉన్నామని ఎమ్మెల్యే ఎదుట పలువురు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, తహసీల్దారు సౌజన్యలక్ష్మి, ఎంపీడీఓ సరస్వతి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సింగిల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ, లింగమ్మ, కోఆప్షన్ మెంబర్ సలీం, వైస్ సర్పంచ్ విష్ణు, నాయకులు సురేష్‌రెడ్డి, సింగారెడ్డి, చంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ జయరాం, మైనార్టీ నాయకులు అల్తాఫ్, రవూఫ్, రఫీక్, మాజీ ఎంపీపీ గోవిందప్ప, ఎస్సీ సెల్ నాయకులు శంకరప్ప, శివశంకర్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుడిబండ: మండలంలోని ముతుకూరు-1 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వడ్రహట్టి, పీ.ఎ న్.పాళ్యం గ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ జగదాంబ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

రొద్దం: మండలంలోని కనుమర, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

నేడు జలధి

పెనుకొండ: పట్టణంలో శనివారం సాయంత్రం మొహర్రం వేడుకల్లో భాగంగా బాబయ్య స్వామి పీర్ల జలధి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణవాసులు, ప్రముఖులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

మధూడిలో 'పొలంబడి'

అగళి: మండలంలోని మధూడి గ్రామంలో రైతు జగదీష్ పొలంలో వ్యవసాయాధికారులు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కే 6 వేరుశనగ రకం సాగు, జీవామృతం, బీజామృతం తయారీ, విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు.

పట్టు పరిశ్రమ అభివృద్ధికి సహకరించండి



పార్టీ సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

హిందూపురం: ముద్దిరెడ్డిపల్లిలో సిల్క్ రీలర్స్‌కు చేయూత ఇవ్వాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, గుడ్డంపల్లి వేణురెడ్డి దంపతులను సిల్క్ యూనిట్స్ నిర్వాహకులు కోరారు. శుక్రవారం సిల్క్ పారిశ్రామికవేత్త డీసీ ఆనంద్ ఇంటిని పెనుకొండ మాజీ సమన్వయకర్త బాబురెడ్డితో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ.. పట్టు పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. అలాగే గుడ్డంపల్లి వేణురెడ్డిని హిందూపురం ఏపీపీ ఇందాద్, ఏజీపి శ్రీనివాస రెడ్డి తదితరులు పార్టీ ఆఫీసులో సన్మానించారు. కార్యక్రమంలో సిల్క్ ఓనర్స్ సంజీవులు, అదెప్ప, రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్రసహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నాయకులు కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, సిపిసీ సాదిక్, హరి, చంద్ర, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ జమానుల్లా ఖాన్

అగళి: విద్యార్థులు క్రమశిక్షణలతో మెలగాలని తహసీల్దార్ జమానుల్లా ఖాన్ సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులత సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. సస్పెండ్ చేసిన ప్రిన్సిపాల్ చక్రధారి తరపున విద్యార్థులు ఆందోళనలు చేయడం, అధికారులకు వినతిపత్రాలు అందజేయడం సరికాదన్నారు. ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్‌కు వెళ్లిన విద్యార్థులను కలెక్టర్ మందలించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేశానన్నారు. విద్యార్థులు బుద్ధిగా నడచుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ కారులో బయలుదేరగా. విద్యార్థులు కారును అడ్డుకున్నారు. తహసీల్దార్ కారును అడ్డుకునేంత అవసరం విద్యార్థులకు లేదని, ఎవరో వెనుక ఉండి విద్యార్థులతో ఇలా చేయిస్తున్నారని మండలవాసులు వాపోయారు.

'జగనన్న సురక్ష'తో పేదలకు లబ్ధి



సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, తదితరులు



ధ్రువపత్రాలు అందజేస్తున్న పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త దీపిక, మధుమతిరెడ్డి

పరిగి: 'జగనన్న సురక్ష' కార్యక్రమంతో అర్హులందరికీ న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. శుక్రవారం పరిగి మండల కేంద్రంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందని వారికి అర్హతల ఆధారంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో పలు సర్టిఫికెట్లు అందించడంతోపాటు లబ్ధిని చేకూర్చడానికి కృషి చేస్తామన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండలంలో దాదాపుగా 32 వేల సేవలను అందించినట్లు ఎంపీడీఓ సరస్వతి తెలిపారు. హౌస్ హోల్డ్ సర్వీస్‌లో పరిగి మండలం జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సవిత, సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సింగిల్ విండో కార్యదర్శి మారుతీరెడ్డి, స్పెషలాఫీసర్ ప్రసాద్ రావు, తహసీల్దారు సౌజన్యలక్ష్మీ, ఎంపీడీఓ సరస్వతి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, మండల సచివాలయ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ, లింగమ్మ, కోఆప్షన్ మెంబర్ సలీం, మాజీ ఎంపీపీ గోవిందప్ప, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: జగనన్న సురక్షతో పేదలకు లబ్ధి చేకూరుతోందని నియోజకవర్గ సమన్వయ కర్త టీఎన్ దీపిక పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామన్నారు. ఇందుకు అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్రబాబు, ప్రత్యేక అధికారి చంద్రమౌళిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, సర్పంచ్ సంజప్ప, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, నాయకులు శ్రీరామిరెడ్డి, ఆనంద్, కృష్ణవేణి, రాము, దేవరాజు పాల్గొన్నారు.

చిలమత్తూరు: ఇంటి ముంగిటకే సంక్షేమాన్ని అందించిన ఏకైన సీఎం జగన్ మాత్రమే అని నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. కోడూరు-2 సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ మురళీమోహన్ అధ్యక్షతన 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతి మాట్లాడుతూ.. జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ.. పథకాలే వచ్చే ఎన్నికల్లో పురంలో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ నరేష్ కృష్ణ, సర్పంచ్‌లు బందేపల్లి శంకర్‌రెడ్డి, నీలీభాయి, ఎంపీటీసీలు మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ, నాయకులు రామకృష్ణారెడ్డి, సదాశివరెడ్డి, దివాకర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, రంగారెడ్డి, శ్రీరామిరెడ్డి, హనుమంతరెడ్డి, రామ్మూర్తి, గిరిధర్‌రాజు, అంజన్‌రెడ్డి, అయూబ్, బీసీ సెల్ రమేష్ పాల్గొన్నారు.

లేపాక్షి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మైదుగోళం సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 11,083 సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసిల్దార్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజి, మహమ్మద్, మంజునాథ్ పాల్గొన్నారు.

అమరాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. బసవనపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన

మడకశిరరూరల్: ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జీవీ పాళ్యం గ్రామ సచివాలయంలో ఉద్యాన పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న రైతులు ఉద్యాన పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఉద్యాన పంటల సాగు విధానం, లాభాలు, ప్రాముఖ్యత తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతమ్మ, ఆర్బీకే ఇన్‌చార్జ్ దివ్య, పీడీ రాజేష్, అధ్యాపకులు, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గుడిసెల తొలగింపు

పెనుకొండ: పట్టణం సమీపంలో సర్వేనంబర్ 668లో వేసుకున్న గుడిసెలను శుక్రవారం తొలగించారు. గురువారం తెల్లవారుజామునే పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు మోహరించారు. సీఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్‌బాబు, స్పెషల్ పార్టీ పోలీసులు గుడిసెలు తొలగించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు.

భవన నిర్మాణానికి భూమి పూజ

చిలమత్తూరు: మండల కేంద్రంలో శుక్రవారం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సముదాయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ భవన నిర్మాణానికి ప్రసన్న కుమార్ రూ.లక్ష విరాళం అందించినట్లు బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నందకిశోర్, కార్యదర్శి ఎంఎల్ ప్రసాద్ తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

ఎంపీటీసీ పదవికి రాజీనామా

చిలమత్తూరు: మండలంలోని దేమకేతేపల్లి వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సుధాకర్ తన పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ నరేష్ కృష్ణకు అందజేశారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో మండల కో-ఆర్డినేటర్‌గా ఉద్యోగం రావడంతో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

చిలమత్తూరు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైద్యాధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న రక్షా అకాడమీలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సభ్యులు రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్షాలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, అకాడెమీ నర్సింగ్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, పీఎఫ్‌ఓ-ఎస్ఈటీయూ రమణ, లింక్ వర్కర్‌స్కీం డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ రమేష్, హరి రెడ్ క్రాస్ సెక్రటరీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

173 మందికి కంటి పరీక్షలు

చిలమత్తూరు: మండలంలోని శెట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్, పీస్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 173 మంది కంటి పరీక్షలు చేసి, ఆపరేషన్లకు 40 మందిని ఎంపిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కుమారస్వామిరెడ్డి, తహసీల్దార్ నాగరాజు తెలిపారు.

నివాళి

అమరాపురం: మండలంలోని నిద్రగట్ట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు జయమ్మ (53) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి నిద్రగట్ట గ్రామానికి వెళ్లి జయమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె భర్త నారాయణప్ప, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, హేమావతి సర్పంచ్ తిప్పేస్వామి, పార్టీ నాయకులు, డీలర్లు, ఎంపీటీసీలు నివాళులర్పించారు.

యువతి ఆత్మహత్యాయత్నం

పెనుకొండ రూరల్: మండలంలోని మరువపల్లిలో కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అఖిల పూల మొక్కలకు వాడే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు గమనించి అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

కంటైనర్ బోల్తా

పెనుకొండ రూరల్: కంటైనర్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటన పెనుకొండ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కియా పరిశ్రమ నుంచి బెంగళూరు వైపు వెళ్తుండగా మార్గంమధ్యలో హరిపురం సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొని అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో బీహార్‌కు చెందిన మహేష్ స్వల్పంగా గాయపడ్డాడు.

విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ

హిందూపురం: విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలను అందించి వారికి అండగా నిలుస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చలివెందల గ్రామంలో వయో వృద్ధుల సహాయ సహకారాల సంస్థ సహకారంలో 26 మందికి చెవిటి మిషన్లు 40 మందికి చేతి కర్రలను అందజేశారు. ఆ సంస్థ జూనియర్ అసిస్టెంట్ అంజినమ్మ, రాజేంద్రరెడ్డి, సచివాలయ కన్వీనర్ అమర్నాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గుడ్డం కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకోండి

హిందూపురం: గణపతి విగ్రహాల నిమజ్జనానికి సదుపాయాలు కల్పించాలని హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు కోరారు. శుక్రవారం గుడ్డం కోనేరు వద్దకు తరలి వెళ్లి ఆలయ ఈఓతో చర్చించారు. కోనేరు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం ఆలయ ఈఓకు వినతిపత్రం అందజేశారు. అలాగే దేవాలయ భూములు పరిరక్షించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు రమేష్‌రెడ్డి, మాజి చైర్మన్ బిఎస్‌విద్యసాగర్, హరి, చలపతి, రామాంజినేయులు, గోపాల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎంపిక

పరిగి: స్థానిక సేవామందిరం బిందూనగర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం జోనల్ కార్యవర్గ సభ్యులు అంజనామూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ రవిశేఖర్, సీనియర్ నాయకులు శివన్న, నరసింహారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా పాల్గొన్నారు. ప్రారంభంలో పూర్వపు కార్యదర్శి గంధూడి వెంకటేశ్ రెండేళ్ల నివేదికను తెలియజేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా హరినాథ్, అధ్యక్షుడిగా కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రమేష్, జిల్లా కౌన్సిలర్లుగా గురు రాజరావు, భాగ్యలక్ష్మి, నరసింహారెడ్డి, భానుచంద్ర, నాగరాజు, ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున, నాగచంద్ర, శేఖరయ్య, శశాంక్, రంగస్వామి, రామిరెడ్డి, కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, మారుతీ, వెంకటేశ్, పద్మావతమ్మ, వేణుగోపాల్, ఈశ్వరప్ప, పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఫణీంద్ర, సోమశేఖర్, లక్ష్మణమూర్తి, అనంతకుమార్ పాల్గొన్నారు.


ప్రీ ఆడిట్ ఆమోదంతోనే బిల్లుల చెల్లింపు

పెనుకొండ: ప్రీ ఆడిట్ ఆమోదంతోనే పనులకు ఖర్చుల చెల్లింపు ఉంటుందని నగర పంచాయితీ చైర్మన్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ అత్యవసర కౌన్సిల్ సమావేశం నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ప్రభుత్వం ప్రీ ఆడిట్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సమావేశంలో తాగునీటి సమస్య, విద్యుత్ బల్బుల ఏర్పాటు, మంచినీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ తెలిపారు. వైస్ చైర్మన్లు సునీల్, లోకేష్, కౌన్సిలర్లు తయూబ్, రఘునాథరెడ్డి, సుధాకర రెడ్డి, భాస్కర్‌నాయక్, బోయ హారతి, అంజలి, రామాంజనేయులు, నాగరత్న, శేషాద్రి, ఫర్జియాబాను, షహనాబీ, సంజీవమ్మ, కోఆప్షన్ మెంబర్లు నేమతుల్లా, ముహీబా, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి



పెనుకొండ: స్థానిక అధికారులతో కలసి మొక్క నాటిన సబ్‌కలెక్టర్ కార్తీక్



హిందూపురం అర్బన్: మొక్కలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధమతిరెడ్డి

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రపంచ పకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని సబ్ కలెక్టర్ కార్తీక్ పిలుపునిచ్చారు. పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత అని వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధమతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం మండలం రామచంద్రాపురంలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్:

మహిళలకు 'అనంతశక్తి సొసైటీ' అండ

రొద్దం: మహిళల ఆర్థికాభివృద్ధికి అనంతశక్తి సొసైటీ అండగా నిలుస్తోందని సొసైటీ సీఈఓ లావణ్య అన్నారు. శుక్రవారం సొసైటీ అధ్యక్షురాలు కృష్ణమ్మ అధ్యక్షతన జరిగిన 24వ వార్షికోత్సవ మహాసభలో సొసైటీ సీఈఓ లావణ్య మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కలు, ఆడిట్ నివేదిక చదివి వినిపించారు. బూచెర్ల, చోళేమర్రి మహిళా కోలాట, ధరణి ప్రతిభా సొసైటీల ఆధ్వర్యంలో చిరుధాన్యాల తినుబండారాలు ప్రదర్శనలో ఉంచారు. మహాశక్తి సీఈఓ అశ్వని, సుకన్య, మేనేజర్లు శ్రీకాంత్, రమేష్, సొసైటీ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది, 800 మంది సభ్యులు పాల్గొన్నారు.

సర్కారు భూమి హాం ఫట్

పావగడ: తాలూకాలోని బూదిబెట్ట గ్రామానికి చెందిన సర్వే నంబర్ 61 లోని 89 ఎకరాల 16 కుంటల ప్రభుత్వ భూమిని గ్రామ పంచాయతీ పీడీఓలు అక్రమంగా 66 మందికి ఖాతాలు చేసిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. తహసీల్దార్ సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తురాలు ధనలక్ష్మి ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. అక్రమంగా ఖాతాలు చేసిన భూమి 1997 నుంచి 2021 వరకూ 66 మంది కి ఎలాంటి చెక్‌బందీ, కొలతలు లేకుండా ప్రభుత్వ భూమిని ఖాతాలు చేయడం చట్ట విరుద్ధమని ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తహసీల్దార్ తెలిపారు.